


# నవభూమి

జిల్లా అనుబంధం

19 మార్చి ,2025 బుధవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in




## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సన్నకు
# ముఖ్యమంత్రి రేవంతన్న

- అపాయింట్మెంట్ !
- గుమ్మడికి అపాయింట్మెంట్ ఇస్తే
- ముఖ్యమంత్రికే క్రెడిట్ అని ముందే చెప్పిన నవభూమి

### చిన్న లాజిక్ మిస్సైన పాలకుడు!





**ఇల్లెందు మార్చి 18 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎట్టకేలకు అపాయింట్మెంట్ ఇచ్చారు. దీంతో గుమ్మడి నర్సయ్యకు తనను కలిసే అవకాశం కల్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన పొరపాటును సరిదిద్దుకుని తన హుందాతనాన్ని నిలుపుకున్నారు. ఇల్లెందు నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుమ్మడి నర్సయ్య సీఎంను కలిసేందుకు ఇటీవల ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసం ఎదురుగా ఫుట్ పాత్ పై ఎర్రటి ఎండలో నిల్చున్న గుమ్మడి నర్సయ్య వీడియో ప్రజల్లో చర్చనీయాంశమైన సంగతి కూడా తెలిసిందే. గుమ్మడి నర్సయ్యకు ఎదురైన ఈ చేదు అనుభవాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం రేవంత్ దృష్టికి తీసుకువెళ్లారు. గుమ్మడి నర్సయ్య వంటి ప్రజా నాయకున్ని కలిసే విషయంలో అలా జరిగి ఉండాల్సింది కాదని కూనంనేని అభిప్రాయపడ్డారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి కూడా అసెంబ్లీలోనే స్పందిస్తూ గుమ్మడి నర్సయ్య వచ్చిన విషయం తనకు తెలియదని, సమాచారలోపం వల్ల అలా జరిగిందని చెప్పారు. కమ్యూనిస్టు నాయకులు ప్రజోపయోగ పనులకోసం మాత్రమే వస్తారని, వ్యక్తిగత పనులపై రారని, నర్సయ్య వంటి నాయకులను కలిసేందుకు తనకు ఎటువంటి అభ్యంతరం లేదని కూడా సీఎం అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే గుమ్మడి నర్సయ్య సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం అసెంబ్లీలో కలిశారు. ఇల్లెందు నియోజకవర్గ సమస్యలపై భారీ వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు. రోళ్లపాడు వద్ద సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చిన అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇల్లెందు ప్రాంత రైతులకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలని, ఇల్లెందును రెవెన్యూ డివిజన్ గా మార్చాలని, కొమరారం, బోడు కేంద్రాలుగా మండలాలను ఏర్పాటు చేయాలనే తదితర అనేక ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గుమ్మడి సీఎంకు అందించారు. వినతి పత్రం స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి పక్కనే గల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచన చేశారు. వెంటనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలతో, మంత్రులతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లెందు ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. నర్సన్నా.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి తనను ఆప్యాయంగా పలకరించి ఆత్మీయంగా కౌగిలించుకున్నారని గుమ్మడి నర్సయ్య చెప్పారు. సీఎం పలకరింపు తీరు తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, గతంలో జరిగిన పరిణామాలనేవీ ఆయన పట్టించుకోలేదని, అప్యాయంగా హత్తుకున్నారని చెప్పారు. తాను ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలను ప్రభుత్వం తీరుస్తుందని గుమ్మడి నర్సయ్య అశాభావాన్ని వ్యక్తం చేశారు. గుమ్మడి నర్సయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిజేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్ రావు, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, రామచంద్రు నాయక్, మురళీ నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి
# ప్రజాదరణ భేష్

- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా
- ప్రజలపక్షం వహించే పార్టీలనే జనం ఆదరిస్తారు
- సిపిఐ వందేళ్ల ఉత్సవాలు దేశవ్యాపితంగా ఘనంగా నిర్వహిస్తున్నాం
- ప్రజా ఉద్యమాల నిర్వహణలో భద్రాద్రి జిల్లా ఆదర్శం





**కొత్తగూడెం, మార్చి 18,నవభూమి ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకే ప్రజాదరణ మెండుగా ఉందని, ప్రజలపక్షం వహించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం జగదల్పూరులో సమావేశం ముగించుకొని కొత్తగూడెం మీదుగా విజయవాడ వెళుతున్న క్రమంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ సందర్శించి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో రాజా సమావేశమయ్యారు. జిల్లా రాజకీయ పరిస్థితలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా రాజా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ప్రజా పోరాటాలకు రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా ఆదర్శ%శీ%గా నిలుస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎందరో జాతీయ నాయకులను కమ్యూనిస్టు పార్టీకి అందించిందని, ప్రజా ప్రతినిధులుగా ప్రజా గొంతుకను వినిపించే నేతలను చట్టసభలకు పంపిందన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిస్కారంకోసం నిత్యం శ్రమిస్తుండటం హర్షణీయమన్నారు. జిల్లాలో ఉన్న పోడుభూముల సమస్యపై, పేదలకు నివేశన స్థలాలు కోసం, రైతాంగ, కార్మిక సమస్యలపై భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. సకాలంలో 2025 సభ్యత్వం పూర్తి చేసి రాష్ట్ర కేంద్రానికి అందించడంపట్ల జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. సిపిఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాపితంగా శత వసంతోత్సవాలు జరుగుతున్నాయని డిసెంబర్ 26వరకు ఉత్సవాలు జరుపుతామన్నారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో భారీ భహిరంగ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయన వెంట సిపిఐ జాతీయ నాయకులు రామకృష్ణ పాండే, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఉన్నారు.

## రానున్న 3 నెలలు థర్మల్ కేంద్రాలకు
# సరిపడా బొగ్గు రవాణా చేయాలి

5

- విద్యుత్ డిమాండుకు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి
- అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి
- ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి



## వరి బోనస్ డబ్బులు వెంటనే
# విడుదల చేయాలని నిరసన

**ఖమ్మం రూరల్, మార్చి 18 :** వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి క్వింటాకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ఇంతవరకు చెల్లించలేదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడి సుదర్శన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నండ్ర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కాచిరాజు గూడెం, కస్నాతండా, వాల్యాతండా, రేగులతండా గ్రామాల్లోని రైతులు కాచిరాజుగూడెంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మిన వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కాచిరాజు గూడెంలో గల రైతు వేదిక వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిర్చి పంటకు క్వింటాకు రూ.25 వేలు మద్దతు ధర ఇవ్వాలని, అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతును నట్టేట ముంచుతుందని విమర్శించారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే తెలంగాణ రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో మంత్రుల ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏఈఓ నజ్మాకు అందజేశారు.

# ముస్లింలు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

## మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకుబ్ పాషా



**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** రాజీవ్ యువవికాసం పథకం కింద సబ్సిడీ పై రుణాలు పొందేందుకు ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన నిరుద్యోగులు ఆన్లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ పుస్తకంతో అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎంచుకున్న యూనిట్‌ను బట్టి 50 వేల నుండి 3 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల నిరుగ్యోగ ముస్లిం యువకులు ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలి అని సూచించారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# కుంగ్ ఫూ, కరాటే పోటీలో గోల్డ్ మెడల్



**గుండాల మార్చి 18 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు కరాటే మాస్టర్ సుధాకర్ నేతృత్వంలో కరాటే లో రాణిస్తూ తమ ప్రతిభను చాటు కుంటున్నారు. యస్ కె ముబినా, ఈశిత, అరుణ శ్రీ, షైనీష్, ఆర్ష వర్ధన్, మహిరుద్దీన్, మైతిలి గోల్డ్ మెడల్ సాధించారు. సిల్వర్ మెడల్ యస్ కె ముదాసీర్ రాఘవి సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు నూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుండాల సిఐ వచ్చి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రమేష్, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, గుండాల యం పి ఓ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, కరాటే మాస్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించే జీవో 64ను ఉపసంహరించుకోవాలి

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**గుండాల మార్చి 18 నవభూమి:** ఉమ్మడి గుండాల మండలం ఏ హెచ్ ఎస్ శంభునిగూడెం పాఠశాల ఆవరణలో డైలీ వర్కర్ల నిరవధిక సమ్మె శిబిరంను సందర్శించి టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల కు సమాన పనికి సమానవేతనం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 30సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. డైలీ వర్కర్ల సిబ్బంది సమస్యలతో వినతి పత్రము అందచేశారు. మీ సమస్యలను మా రాష్ట్ర శాఖ దృష్టికి తీసుక వెళ్తామని వారి తెలియ చేశారు.

# భారీ ప్రదర్శన బాణాసంచా కాల్చి కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

■ బీసీ రిజర్వేషన్ బిల్ ఆమోదించినందుకు హర్షం





**సత్తుపల్లి, నవభూమి, మార్చి 18 :** బీసీలకు అసెంబ్లీ లో 42 రిజర్వేషన్ బిల్ ను ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కార్పొరేషన్లకు రూ. 6 వేలు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణా సంచా కాల్చి స్వీట్స్ పంచిపెడుతూ సంబరాలు నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదే చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆనాడు భారత్ జోడో యాత్ర లో బిసి రిజర్వేషన్ 42% ఇస్తామని జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట నిలబెట్టుకొన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ లు అమలు పెట్టటం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ బిసి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ నాయకులు, పట్టణం కాంగ్రెస్ పార్టీ , సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి

- ■ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు నేటి విద్యార్థి, యువతరానికి ఆదర్శం కావాలి
- ■ మోడీ కుహనా దేశభక్తిని ఎండగడదాం
- ■ ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం: పీవైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా





**దమ్మపేట మార్చి 18 నవభూమి:** దేశ స్వాతంత్రం కోసం, బ్రిటిష్ ముష్కరులు అమలు చేసిన అనిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్ రాజగురు, సుఖదేవులు నేటి విద్యార్థి, యువతరానికి ఆదర్శం కావాలని పివైయల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు. మంగళవారం దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మండల సెమినార్ లో రామకృష్ణ మాట్లాడారు. ఈ సెమినార్ కు పివైయల్ డివిజన్ అధ్యక్షులు కాక వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు, స్పార్టకస్ వంటి ఉజ్వల తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండం లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినారని భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు, మతోన్మాదం, కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి, యువతరం, ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజగురు,సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ అనంతరం భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల 94 వ వర్ధంతి సందర్భంగా ముద్రించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సెమినార్ లో పి వై ఎల్ జిల్లా జిల్లా నాయకులు కుంజ అర్జున్, డివిజన్ నాయకులు సున్న జగన్, యుకె మహేష్ మండల నాయకులు కాక చందు, పొట్ట సంతోష్,కురసం తిరుపతిరావు, కురం రవి కురాశం రాజు, రాజేష్, స్వయం నాగేశ్వరావు, తెల్లం నగేష్, తెల్లం చిన్నిరావు తదితరులు పాల్గొన్నారు.

# మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసిన లద్నాపూర్ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామగిరి మార్చి 18 నవభూమి:** గ్రామంలోని పలు సమస్యలపై హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ ఐటి భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని లద్నాపూర్ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవడం జరిగింది. గ్రామంలోని మిగిలి ఉన్న 283 ఆర్ అండ్ ప్యాకేజ్ సంబంధించిన విషయంపై మంత్రి ని కలిసి సమస్య వెంటనే పరిష్కారం కోసం పలు విషయాలపై మాట్లాడి తొందరగా సమస్య పరిష్కారమై అందరికీ న్యాయం జరిగేలా చూడాలని పలు విషయాలు చర్చించడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం కొరకు సి అండ్ ఎండి, కలెక్టర్ తో మాట్లాడి తొందరగా పరిష్కరిస్తామని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలియజేయడం జరిగింది. అలాగే గ్రామంలోని పలు విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీఎస్ కె. జమీల్, అంటే తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు



**చింతకాని, నవ భూమి, మార్చి 18:** మండల పరిధిలోని నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి ,బసవయ్య దంపతుల మనవడి పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు లింగం రాంబాబు హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరు రమేష్, ఆలస్యం బసవయ్య దంపతులు, మండల కాంగ్రెస్ నాయకులు హాజరైనారు

## ప్రశాంత వాతావరణంలో... పరీక్షల నిర్వహణకు సహకరించండి.

### అపోహలు, అపవాదులకు చోటు ఇవ్వకండి

### ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు



**సత్తుపల్లి, నవభూమి, మార్చి 18 :** మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని మంగళవారం సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు కోరారు. పరీక్షల సమయంలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారానికి తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలలో ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాన న్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలన్నారు. పరీక్షలు రాయనున్న విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా చూడాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సూచించారు. పట్టణంలో 5 పరీక్ష కేంద్రాల్లో 917 మంది, గంగారం పరీక్షా కేంద్రంలో118 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుంచి మొదటిసారిగా 24 పేజీల బుక్లెట్ (రూల్స్ పేజీలు) ఇవ్వడం జరుగుతుందన్నారు. పేజీకి 25 లైన్స్ వరకు ఉంటాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారన్నారు. మొదటి రోజు గంట ముందుగా, మిగిలిన రోజుల్లో పరీక్షలకు 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**గార్ల, నవభూమి, మార్చి 18:** గార్ల మండలం మద్ది వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు పి డి ఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు మండల కార్యదర్శి ఎం. మహేష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉన్నత శ్రేణి లో ఉత్తీర్ణత సాధించారని, ప్రోత్సాహించేందుకై ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

- యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్
- ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషితో కలిసి పరీక్ష కిట్ల పంపిణి






**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సూచించారు. పాల్వంచ మండలం కెపి జగన్నాథపురం లోని ప్రభుత్వ జెడ్పి హైస్కూల్ లో రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆథారిటీ కమిటీ సభ్యులు జోషి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్, పెన్సిల్, స్కెల్ తో కూడిన పరీక్ష కిట్స్ లను చీకటి కార్తీక్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు రాసి ఉత్తమ మైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా విద్యార్థులకు పలు రకాల మార్గదర్శకం చేశారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు బానోత్ బాలాజీ నాయక్, ధర్మపురి ప్రసాద్, దంతూజు కామాచారి, తిప్పిరెడ్డి లచ్చిరెడ్డి, బానోత్ కుమార్, భూక్య ప్రసాద్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగారం కాలనీ నల్లమోతు పవన్, వన్నాపురం నరేష్, మాలోత్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ

# నవభారత్‌లో ఘనంగా గ్లోకోమా వారోత్సవాలు

- పాల్గొన్న ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిద్ధార్థ దీక్షిత్







**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ, నవభారత్ కంటి ఆసుపత్రి లో మంగళవారం గ్లోకోమా వారోత్సవాల సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో గ్లోకోమా పై అవగాహన సదస్సు ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి కి చెందిన డాక్టర్ సిద్ధార్థ దీక్షిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవభారత్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి లో మార్చ్ 9 నుండి 15 వ తారీఖు వరకు గ్లూకోమా వార్షికోత్సవ సందర్భంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం గ్లోకోమా (నీటి కాసులు) వ్యాధిని నిర్మూలించడం అన్నారు. గ్లోకోమ వ్యాధి గురించి వివరాలు ఈ వ్యాధి ఎలా వస్తుంది, వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం, చేయవలసిన వ్యాయామం, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ కంటి ఆసుపత్రి కి సంబంధించిన డాక్టర్ శ్వేత మాట్లాడుతూ గ్లూకోమా అనేది చూపు దొంగ ఈ వ్యాధి త్వరగా గుర్తిస్తే, ఈ వ్యాధిని త్వరగా నిర్మూలించవచ్చునన్నారు. ఈ వ్యాధి వచ్చినవారికి లక్షణాలు ముందుగా తెలియదని, 40 సంవత్సరాలు పై బడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల ఈ వ్యాధి అనేది బయటపడుతుందన్నారు. ఈ గ్లూకోమా వల్ల సైడ్ విజన్ అనేది తగ్గుతూ వస్తుందని, కంటి నరంలో ఒత్తిడి ఎక్కువ అవ్వడం కూడా చూపు మందగిస్తుందని, వెంటనే కంటి వైద్యులను సంప్రదించడం వల్ల ఈ వ్యాధి ని నిర్మూలించవచ్చునన్నారు. ముందుగా తెలుసుకోవడం వల్ల చుక్కల మందు ల ద్వారా గాని, లేజర్ ట్రీట్మెంట్ ద్వారా గాని, కంటి ఆపరేషన్ వల్ల గాని ఈ వ్యాధి అనేది పెరగకుండా నిర్మూలించవచ్చునన్నారు. అనంతరం హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ దేవి చందర్ రావు మాట్లాడుతూ గ్లకోమా అనేది పెద్దవాళ్లలో తో పాటు చిన్న పిల్లలకు కూడా కంజనేటల్ గ్లూకోమా వ్యాధి వస్తుందని, ఇది ముఖ్యంగా మేనరిక సంబంధం వల్ల వస్తుందన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిల్లలలో లక్షణాలను ఈ వ్యాధిని గుర్తించినట్లయితే ఆపరేషన్ పద్ధతిలో చికిత్స చేయించవచ్చునని, అంతేగాక పిల్లలకి ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే మంచి పోషకాహారం, ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు రోజువారి వ్యాయామాలు, నీరు ఎక్కువగా త్రాగడం వల్ల ఈ వ్యాధిని అరికట్టవచ్చునన్నారు. ఈ గ్లోకోమా ట్రీట్మెంట్ కొరకు హైదరాబాద్, విజయవాడ లలో ఉన్న పెద్ద పెద్ద హాస్పిటల్ కి వెళ్ళనవసరం లేకుండా హైదరాబాద్ నుండి మన ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యందు స్పెషలిస్ట్ డాక్టర్లు మెరుగైన చికిత్స, కంటి శస్త్ర చికిత్సలు మన నవభారత్ కంటి ఆసుపత్రి పాల్వంచ లో చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యం కూడా అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్ధార్థ్ దీక్షిత్, డాక్టర్ శ్వేత, డాక్టర్ దివ్య త్రిపాఠి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ హిరిక, డాక్టర్ అనుప్రియ, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ దేవి చందర్ రావు, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ సాయి తేజ, ఆసుపత్రి సిబ్బంది, పేషంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## సృజన కిరణం స్కూల్ మేగజైన్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అశ్వారావుపేట రూరల్ మార్చి 19 నవభూమి:** అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థుల రచనలతో సి ఆర్ పి సిద్ధాంతపు ప్రభాకర్ ఆచార్యులు సంపాదకత్వంలో వెలువడిన సృజన కిరణం పాఠశాల సముదాయ సంచికను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఒత్తిడితో నిరాశలో ఉన్నప్పుడు కవిత్వం మంచి స్ఫూర్తినిచ్చి తోడుగా నిలుస్తుందని విద్యార్థి దశ నుంచే కవిత్వం అలవర్చాలని ఈ ప్రయత్నం చేస్తున్న అశ్వారావుపేట కాంప్లెక్స్ నిర్వాహకులు అభినందనీయులని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి సి ఎస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి నందా ఏ ఎం ఓ నాగరాజు శేఖర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి హరిత, సి ఆర్ పి ప్రభాకరాచార్యులు మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా వేతనాల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### తహసీల్దార్‌కు సీఐటీయు వినతి



**కారేపల్లి, నవభూమి, మార్చి 18:** గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం సేవలందిస్తున్న ఆశా కార్యకర్తల వేతనాల పెంపుపై అసెంబ్లీలో తీర్మాణం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల కు పిక్స్‌డ్ వేతనాలు రూ.18 వేలు, పీఎఫ్, ప్రమోషన్, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ వంటి అంశాలపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మంగళవారం కారేపల్లి తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ కు ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా జరిగిన సమావేశంలో సీఐటీయు కే.నరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశాల సమస్యలపై ఐఏఎస్ అధికారితో కమిటీ వేస్తామని హామీ ఇచ్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తమ మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామి ఇచ్చిందని గుర్తుచేసారు. చాలీ చాలనీ వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న ఆశా వర్కర్కర్ల సమస్యలపై పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్ల 18 డిమాండ్లను తీర్చాలని డిమాండ్ల సాధనకు పోరాటమార్గమే శరణ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు ఎల్లెబోయిన రాధ, జంగ కళ్యాణి, సరస్వతి, లక్ష్మి,కళావతి, కుమారి, పద్మ, ఆదెర్ల దేవకరుణ, హైమావతి పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**టేకులపల్లి మార్చి 18 నవభూమి ప్రతినిథి:** టేకులపల్లి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లిలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930కి కాల్ చేయాలని, అలాంటి వారిపట్ల అత్యంత అప్రమత్తతతో ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ తాటిపాముల సురేష్,ఎస్ఐ పోగుల సురేష్ పాల్గొన్నారు



# నీటి లభ్యత లేకున్నా యాసంగిలో వరిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- ■ యాసంగిలో బోర్లకింద వరి సాగేమిటి?
- ■ భూగర్భ జలాల్లో మిథెన్, నైట్రేట్ ఎక్కువ
- ■ యూరియా అత్యంత ప్రమాదం
- ■ క్యాన్సర్‌కు ఈ జలాలు కారణం
- ■ కన్నెగంటి రవి రైతు స్వరాజ్య వేదిక

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 18 :** వాతావరణంలో వస్తున్న మార్పులు, ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఎండలు, ఇతర ప్రకృతి వైపరిత్యాల గురించి అసలు పట్టింపు లేని ప్రభుత్వాలను ఏమనాలని స్వరాజ్య వేదిక నిర్వాహకులు కన్నెగంటి రవి ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఆయన మాటల్లోనే.... భూగర్భ జలాల్లో మిథెన్, నైట్రేట్ శాతం అవసరానికి మించి ఉంటుందని ఇటీవల అనేక పరిశోధనలో తేలింది అన్నారు. ఈ జలాల వినియోగించి పండించే పంటల వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందన్నారు.

యాసంగిలో ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేయడం రిస్క్ తో కూడుకున్నదన్నారు. రైతులు కూడా తమ స్వీయ అనుభవంతో గుర్తించకపోవడాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. 2014 నుండీ ఇప్పటివరకూ ఈ ప్రశ్నను మేము ప్రభుత్వాలను, రైతులను పదే పదే అడగవలసి వస్తున్నదన్నారు. మరీ ముఖ్యంగా 2018 తరువాత ప్రతి సంవత్సరం ఒకే అనుభవం ఎదురావుతున్నదన్నారు. వానాకాలం సీజన్ లో భారీ వర్షాలు పడడం, ఈ నీళ్లను చూసి యాసంగిలో కూడా రైతులు వరి సాగు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వాలు కూడా వరి సాగును ప్రోత్సహించడం వారి అవగాహన లేమికి కారణం అన్నారు. మార్చ్, ఏప్రిల్ నెలలు వచ్చేసరికి రాష్ట్రంలో చాలా జిల్లాలలో బోరు బావులలో భూగర్భ జలాలు అడుగంటడం, వరి పొలాలు ఎండిపోయి రైతులు బాధ పడడం పరిపాటిగా మారిందన్నారు.వరి పొలాలలో పశువులను మేపటం సర్వసాధారణంగా మారిందన్నారు. డబ్బులు ఖర్చు పెట్టి, ట్యాంకర్ లలో నీళ్ళు తెచ్చి పొలాలకు పారించడం అక్కడక్కడ చూస్తున్నామన్నారు. యాసంగిలో వ్యవసాయ రంగంలోనూ, బయటా కూడా విద్యుత్ వినియోగం పెరిగిపోయి డిస్కం లు అప్పులలో కూరుకు పోవడం ఇవీ సాధారణంగా కనిపించే దృశ్యాలన్నారు. ఈ పరిస్థితులలో పర్యావరణ స్పృహ ఉన్న ఏ ప్రభుత్వమయినా యాసంగి లో బోర్ల క్రింద వరి సాగు వద్దని రైతులకు స్పష్టంగా చెప్పాలన్నారు. సాగు నీరు తక్కువ అవసరమయ్యే ఇతర పంటలు వేస్తే ప్రభుత్వం కనీస మద్ధతు ధరలతో కొనుగోలు చేస్తుందన్న హామీ ఇవ్వాలన్నారు. యాసంగి లో బోర్ల క్రింద సన్న ధాన్యం సాగు చేసినా, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వబోమని కూడా ప్రకటించాలన్నారు. దీనికి పూర్తి భిన్నంగా జరుగుతోందన్నారు. దురదృష్టకరమేమంటే యాసంగిలో కూడా సన్న ధాన్యం సాగు చేస్తే బోనస్ చెల్లిస్తామని ప్రకటించడం అన్నారు. ఆ ప్రకటనతో రైతులు మూకుమ్మడి గా వరి సాగు వైపు వెళ్లారన్నారు. ఇప్పుడు వర్షాభావ పరిస్థితులు ఏర్పడి బోర్లు అడుగంటి పంటలు ఎండిపోయి అదే రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ 12-03-2025 నాటి వీక్లీ రిపోర్ట్ ప్రకారం యాసంగి లో వరి సాధారణ విస్తీర్ణం 47,27,000 ఎకరాలు కాగా, 2023-2024 యాసంగి సీజన్ లో 50,47,785 ఎకరాలలో వరి సాగు చేశారన్నారు.2024-2025 యాసంగి నాటికి ఈ విస్తీర్ణం 56,13,747 ఎకరాలకు పెరిగిందన్నారు. మొక్క జొన్న సాధారణ విస్తీర్ణం 5,89,098 ఎకరాలు కాగా, గత సంవత్సరం 6,45,600 ఎకరాలలో సాగు చేశారు. ఈ సంవత్సరం ఈ విస్తీర్ణం 8,09,784 ఎకరాలకు పెరిగి పోయిందన్నారు. మరో వైపు శనగ విస్తీర్ణం 2,55,187 ఎకరాల నుండీ 2,20,240 ఎకరాలకు, పెసర విస్తీర్ణం 16,384 ఎకరాల నుండీ 11,634 ఎకరాలకు పడిపోయిందన్నారు. ఉలవలు,అలసందల విస్తీర్ణం కూడా తగ్గిపోయిందన్నారు. ఈ యాసంగి సీజన్ లో వేరు శనగ విస్తీర్ణం కొద్దిగా పెరిగినప్పటికీ, నువ్వుల విస్తీర్ణం 25,164 ఎకరాల నుండీ 23,463 ఎకరాలకు, పొద్దు తిరుగుడు విస్తీర్ణం 21,868 ఎకరాల నుండీ 19,019 ఎకరాలకు,కుసుమ విస్తీర్ణం 10,337 ఎకరాల నుండీ 7006 ఎకరాలకు, ఇతర నూనె గింజల విస్తీర్ణం 5378 ఎకరాల నుండీ 3,475 ఎకరాలకు తగ్గిన విషయం ప్రభుత్వాలు గ్రహించాలన్నారు . ఇవాల్టి కాలంలో వరి, జొన్న,మొక్క జొన్న పూర్తిగా ఆహార ధాన్యాలుగా మాత్రమే కాకుండా, ఆహారేతర పరిశ్రమల అవసరాలకు ముడి సరుకులుగా వెళుతున్నాయన్నారు. ముఖ్యంగా లిక్కర్ తయారీకీ, ఇథనాల్ ఉత్పత్తి కోసం ఈ పంటలను వినియోగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నూనెగింజలు, చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోవడంతో, వాటి కోసం మనం ఇతర రాష్ట్రాల మీదా, ఇతర దేశాల మీదా ఆధార పడవలసి వస్తున్నదన్నారు. నిజానికి ఈ పప్పుధాన్యాలు, నూనె గింజలు , చిరు ధాన్యాల పంటల సాగుకు చాలా తక్కువ నీళ్ళు అవసరమన్నారు. మరో వైపు వరి, మొక్కజొన్న సాగుకు నీళ్ళు ఎక్కువ అవసరమన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న సమయంలో ప్రభుత్వం, చాలా ఎక్కువ సాగు నీళు ళ అవసరమైన ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహిస్తూ ఉండడం కూడా మరో విచక్షణ లేని పని అన్నార్ను . కానీ ఈ మాటలను ఎవరు వింటారు ? ఎప్పుడు మార్చుకుంటారని ప్రశ్నించారు.మొత్తంగా 2024 జూన్ 1 నుండీ 2025 మార్చ్ 12 వరకూ గత 9 నెలలలో కురిసిన మొత్తం వర్షపాతాన్ని పరిశీలిస్తే, సాధారణ వర్షపాతం 869 మిల్లీ మీటర్లు కాగా, ఈ కాలంలో మొత్తం 1049.50 మిల్లీ మీటర్లు కురిసిందన్నారు. అంటే సాధారణం కంటే 20.65 శాతం ఎక్కువ వర్షం కురిసిందన్నారు. మరి ఇత్య భారీ వర్షాలు కురిసినప్పుడు , ఈ వర్షం అంతా భూగర్భ జలాలుగా మారాలి కదా ? ఇప్పుడు యాసంగి లో పంటల సాగుకు ఉపయోగపడాలి కదా ? కానీ భూగర్భజలాలు తగ్గి పోయాయనీ, బోర్లు ఎండి పోయాయనీ వార్తలెందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్చ్ 12 వారాంతపు నివేదిక ప్రకారం 2024 జూన్ లో సాధారణ వర్షపాతం 129.4 మిల్లీ మీటర్లు కాగా, 159 మిల్లీ మీటర్ల ( 23 శాతం ఎక్కువ) వర్షం కురిసిందన్నారు. జులై లో సాధారణ వర్షపాతం 229.1 మి. మీ కాగా 294.8 మి. మీ ( 29 శాతం ఎక్కువ) కురిసిందన్నారు. ఆగస్ట్ లో సాధారణ వర్షపాతం 217.4 మి. మీ కాగా 209.9 మి. మీ ( 3 శాతం తక్కువ ) కురిసిందన్నారు. సెప్టెంబర్ లో సాధారణ వర్షపాతం 162.7 మి. మీ కాగా 298.9 మి. మీ ( 84 శాతం ఎక్కువ) కురిసిందన్నారు. అక్టోబర్ లో సాధారణ వర్షపాతం 89.2 మి. మీ కాగా 64.9 మి. మీ మాత్రమే( 27 శాతం తక్కువ) కురిసిందన్నారు. నవంబర్ లో సాధారణ వర్షపాతం 19.90 మి. మీ కాగా 5.90 మి. మీ ( 70 శాతం తక్కువ) కురిసిందన్నారు. డిసెంబర్ లో 4.10 మి. మీ సాధారణ వర్షపాతం కాగా 15.80 మి. మీ ( 285 శాతం ఎక్కువ) కురిసిందన్నారు. జనవరి లో సాధారణ వర్షపాతం 7.10 మి. మీ కాగా అసలు వర్షం పడలేదన్నారు. ఫిబ్రవరిలో సాధారణ వర్షపాతం 4.80 మి. మీ కాగా కేవలం 0.30 మి. మీ ( 93.75 శాతం తక్కువ) వర్షం కురిసిందన్నారు. మార్చి నెలలో 12 వ తేదీ వరకూ సాధారణ వర్షపాతం 6.20 మి. మీ కాగా అసలు వానలు పడలేదన్నారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే ఒక విషయం అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు పడుతున్నాయి కానీ, అవి ఒకే విధంగా ఉండడం లేదన్నారు. భారీ వర్షాలు పడడం , లేదా అతి తక్కువ వర్షాలు పడడం, లేదా వర్షాలు అసలు లేకపోవడం మనం గమనించవచ్చన్నారు. దీనివల్ల, భారీ వర్షాలు పడినప్పుడు నీరు పూర్తిగా భూమిలోకి ఇంకకుండా , వాగులు , వంకల లోకీ , నదుల లోకీ అక్కకడ నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. అసలు వర్షాలు పడనప్పుడు కూడా , బోరుబావుల నుండీ నీరు మోటార్లు పెట్టి ఎక్కువ నీరు అవసరమయ్యే వరి, పత్తి, ఆయిల్ పామ్, మొక్కజొన్న,అరటి, చెరకు లాంటి పంటల సాగు కోసం తోడి పోయడం వల్ల, భూ గర్భ జలాలు త్వరగా అడుగంటి పోతున్నాయన్నారు. అనేక ప్రాంతాల్లో బోర్లు ఫెయిల్ అవుతున్నాయన్నారు. కొత్త బోర్లు వేసినా నీళ్ళు పడక, రైతులు లక్షల రూపాయలు నష్ట పోతున్నారన్నారు. భారీ వర్షాలు పడినప్పుడు కూడా నీరు ఎందుకు భూమి లోకి ఇంకడం లేదో గమనించాలన్నారు. వరి సాగు చేయడానికి వీలుగా, వరి సాగులో నిలవ గట్టిన నీరు ఇంకి పోకూడదనే లక్ష్యంతో అన్ని భూములను, దమ్ము నాగలితో పిండి పిండి చేస్తున్నామ న్నారు. ఫలితంగా భారీ వర్షాలు పడినప్పటికీ, ఎక్కువ నీరు భూమిలోకి ఇంకదన్నారు. రసాయన ఎరువులు చాలా ఎక్కువ మోతాదులో వాడడం వల్ల కూడా, భూములన్నీ గట్టిపడి పోయాయన్నారు. మన భూముల్లో, నేలను గుల్ల చేసే సూక్ష్మ జీవులు లేకుండా పోయాయన్నారు.సేంద్రీయ ఎరువులు వాడే భూమిలో సూక్ష్మజీవులు, వానపాముల కారణంగా భూమి గుల్లబారి ఉంటుందన్నారు. ఫలితంగా వర్షపు నీరు కూడా ఎక్కువ ఇంకుతుందన్నారు. నీటిని పట్టి ఉంచే శక్తి కూడా, రసాయన ఎరువులు వాడిన భూముల కంటే చాలా ఎక్కువ ఉంటుందన్నారు. ఎక్కువ రోజులు తేమ భూమిలో ఉంటుందన్నారు. రసాయన ఎరువులు వాడే భూముల్లో నీళ్ళు కట్టినా, త్వరగా ఆరిపోతాయన్నారు. భూములకు మళ్ళీ మళ్ళీ నీళ్ళను అందించవలసి ఉంటుందన్నారు. అందుకోసం బోర్లు ఎక్కువ సేపు నడవ వలసి ఉంటుందన్నారు. నీటిని బయటకు తీయడానికి ఎక్కువ విద్యుత్ ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు. ఎక్కువ సేపు బోర్లు నడవడం వల్ల, త్వరగా భూగర్భ జలాలు ఇంకిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలంలో వర్షాలు కూడా పడుతుంటాయి కనుక, బోర్లు ఎక్కువ సేపు నడప వలసిన అవసరం ఉండదన్నారు. ఈ విషయాలను గమనించకుండా, యాసంగిలో రైతులు వరి సాగు చేసినా, ప్రభుత్వాలు వరి సాగును ప్రోత్సహించినా తప్పే అవుతుందన్నారు. వరి సాగు చేసే ప్రాంతాలలో మిథేన్ అనే ఉద్గార వాయువు ఎక్కువ ఉంటుందన్నారు. వరి సాగులో నీళ్ళు ఎక్కువ రోజుల పాటు నిలవ గట్టడం ఇందుకు ప్రధాన కారణమ న్నారు. ఈ మిథేన్ మనుషులకు అనారోగ్య కారకమని( క్యాన్సర్ కారకమని) ఎంత మందికి తెలుసని ప్రశ్నించారు. రెండు సీజన్ లలోనూ వరి సాగు చేయడమంటే,మిథేన్ ను గాలిలో మరింత పెంచడమేన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి, రైతులకు, ప్రజలకు అసలు అవగాహన కల్పించడం లేదన్నారు. వరి సాగులో, ఇతర పంటలలో కూడా రసాయన ఎరువులు ముఖ్యంగా యూరియా ఎక్కువ వినియోగించడం వల్ల కూడా తీవ్ర సమస్యలు ఉన్నాయన్నారు.

# యువతకు ఆదర్శం ఇల్లెందు ఎస్ఐ సందీప్

## గ్రూప్ వన్ ర్యాంకర్ సందీప్‌ను సన్మానించిన డిఎస్పీ చంద్రభాను




**ఇల్లెందు మార్చి 18 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సందీప్ కుమార్ కి గ్రూప్ వన్ ఫలితాలలో 502 మార్కులు సాధించి మెరుగైన ర్యాంకు తెచ్చుకున్నందుకుగాను ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను, ఇల్లందు ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ ఎస్ఐ సందీప్ కుమార్ ని సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రబాబు మాట్లాడుతూ పట్టుదల, కృషి, క్రమశిక్షణతో మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని ఇల్లందు ఎస్సై సందీప్ కుమార్ నిరూపించారని, పోలీసు ఉద్యోగం చేస్తూ కూడా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి గ్రూప్ వన్ లో అత్యధిక మార్కులు సాధించడం చాలా అభినందించ తగిన విషయం అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, సెల్ఫోన్లకు, ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడకుండా ఎస్సై సందీప్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని యువత మంచి ప్రవర్తనతో ఉండి ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగపర్చుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఇల్లందు డిఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి కార్యాలయం సిబ్బంది సందీప్ కుమార్ ని అభినందించారు

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 18:** వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పాత కక్షల నేపథ్యంలో 2023 ఫిబ్రవరి 19న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు, రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతో పాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం శివ, రంగారవులపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా సిఐ హనోక్, ఎస్ఐ రఘు, సీడిఓ మల్లికార్జునరావు సహకరించారని తెలిపారు.. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన సాయిప్రియా

**రాయపర్తి మార్చి 18( నవభూమి):** రాయపర్తిలోని కొత్త రాయపర్తి గ్రామంలో అనాతి కాలంలోనే తల్లిదండ్రులు మృతి. దయార్థులు ఆదుకోవాలని వేడుకుంటున్న చిన్నారి సాయిప్రియ రాయపర్తి మండల కేంద్రములోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన బొమ్మెర సతీష్ ఇటీవల కాలంలో ఆక్సిడెంట్ లో మరణించిగా అతని భార్య అక్షిత కూడా మృతి చెందారు.

## నేడు జరిగే జిల్లా జనరల్ బాడీ

# రైతు సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం
- కేంద్ర ప్రభుత్వం తక్షణమే పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని అమలు చేయాలి
- రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేయాలి
- మిర్చి క్వింటాలకు 25,000 రూపాయల మద్దతు ధర కల్పించాలి




**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ బాడీ సమావేశం మార్చ్ 19న మండల పరిధిలోని జగన్నాధపురం ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం తలిపారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జనరల్ బాడీ సమావేశ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేయాలని, మిర్చి క్వింటాల్ కు 25వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని పాలకులను డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన చేయటం జరుగుతుందని, ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తదితర రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారునీ రాజకీయాలకతీతంగా రైతులంతా పాల్గొని జనరల్ బాడీ సమావేశంన్ని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి సాయిబాబా, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొంగర అప్పారావు, కార్యదర్శి బానోత్ రంజిత్, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాసర్ల రామారావు, బీవీ సత్యనారాయణ, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, పాషా పాల్గొన్నారు

## రానున్న 3 నెలలు థర్మల్ కేంద్రాలకు

# సరిపడా బొగ్గు రవాణా చేయాలి

- విద్యుత్ డిమాండుకు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి
- అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి
- ప్రతీ ఉద్యోగి 8 గంటల పాటు పనిచేసేలా చర్యలు తీసుకోండి
- అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ బలరామ్ ఆదేశం
- కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతంపై హర్షం



**కొత్తగూడెం మార్చి 18 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ తోపాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరా కు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను, అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా? లేదా? పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంపెనీలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతీ ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్లు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఎస్టీపీపీలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), శ్రీ ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ,జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారి టి రమని సన్మానించిన జిల్లా కలెక్టర్





**భద్రాచలం మార్చి 18 నవభూమి ప్రతినిధి:** బాలమేళా ముగింపు ఉత్సవంలో భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ ని సన్మానించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. ఉత్తమ పరివేక్షణ నిర్వహించినందుకు గాను, రాష్ట్ర విద్యాశాఖ అమలు పరుస్తున్న కార్యక్రమాలను మండలంలో అన్ని పాఠశాలలో నిర్వహింప చేసేటట్లు ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్న సందర్భాలను పురస్కరించుకొని ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా టి. రమని, భద్రాచలం మండలం ఉత్తమ పాఠశాలగా ఎంపిక కాబడిన ఎం పి, యు పి ఎస్ జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ ని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సహకారము, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారము, జగదీష్ కాలనీ వాసుల సహకారంతో ఈ విజయం సాధించామని విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడం లో జగదీష్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందుంటుందని తెలియజేశారు.

## సీతారాం ప్రాజెక్ట్ నీళ్లను మొదటి ప్రాధాన్యత భద్రాద్రికే ఇవ్వాలి: సిపిఎం డిమాండ్

**బూర్గంపాడు మార్చి 18 నవభూమి:** సీతారాం ప్రాజెక్టు నుండి ఇతర జిల్లాలకు తరలిస్తున్న సీతారాం ప్రాజెక్టు నీళ్లు బూర్గంపాడు మండలంలో రైతులకు సీతారాం ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు ఎత్తు పోతల లిఫ్టు ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇచ్చిన తర్వాతే ఇతర జిల్లాలకి అని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశాం సారపాక కార్యాలయం జరిగిన కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి కి మండల కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బూర్గంపాడు మండలంలో వేల ఎకరాలు రైతులు వరి పత్తి మిర్చి ఇతర వాణిజ్య పంటలు పండిస్తున్న విషయం ప్రభుత్వానికి అధికారులకు తెలుసు, తాత్కాలికంగా లిఫ్టు నకిరేపేట దగ్గర ప్రాజెక్ట్ కి ఏర్పాటు చేసి చేతులు దులుపుకునే విధంగా ఉండొద్దని రైతులకు నీటి ఎద్దడు ఉండొద్దని సౌకారం అధికారులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, ఎస్ కె అబీదా, రాయల వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు





## రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్‌లను నిర్మించాలి
- గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు
- ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 18:** రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు. జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హర్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణ పనులను గుర్తించాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమోదయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పీఓ రాంబాబు, ఎంపీడీఓ లు, అటవీ, ఉద్యానవన శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంవోగా కంపెనీ వైద్యాధికారే కొనసాగుతారు

- దానిపై ఎలాంటి అపోహలు అవసరం లేదు
- సింగరేణి అధికారుల సంఘం(సీఎంవోఏఐ) స్పష్టీకరణ
- కొత్త బొగ్గు బ్లాక్‌ల కోసం యాజమాన్యం, ప్రభుత్వం కృషి చేయాలని వినతి

**కొత్తగూడెం మార్చి 18 నవభూమి ప్రతినిధి:** సింగరేణిలో 42 వేల ఉద్యోగుల వైద్య సేవలకు సంబంధించిన పరిపాలన బాధ్యతలు నిర్వర్తించే ముఖ్య వైద్యాధికారి (చీఫ్ మెడికల్ ఆఫీసర్) పోస్టులో సంస్థ లో పనిచేస్తున్న వైద్యాధికారులే మున్ముందు కూడా కొనసాగుతారని బొగ్గు గని అధికారుల సంఘం (సీఎంవోఏఐ) అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ పతి గౌడ్, పెద్ది నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో సింగరేణి వైద్య అధికారులు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురి కావొద్దని వారు కోరారు. కార్మికులకు అందించే వైద్య సేవలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలన్న యాజమాన్యం ఆకాంక్షలను వీలైనంత త్వరగా సాకారం చేసే క్రమంలో విలువైన సలహాలు, సూచనలు అందించే బాధ్యతలను మాత్రమే చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్) గా పనిచేసే వారు నిర్వర్తిస్తారన్నారు. గత 136 ఏళ్లుగా తెలంగాణ రాష్టం వరకే పరిమితం అవుతూ బొగ్గు ఉత్పత్తిలో ఉన్న మన సంస్థను రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లోనూ విస్తరించేందుకు యాజమాన్యం అనేక కార్యక్రమాలు చేపడుతోందని గుర్తుచేశారు. ముఖ్యంగా పునరుద్ధారక ఇంధన వనరుల రంగంలోకి, అరుదుగా లభించే ఖనిజ వనరుల రంగంలోకి సింగరేణి విస్తరించే విషయంలోనూ అంతర్జాతీయంగా పేరు గడించిన ప్రైజ్ వాటర్ కూపర్, డెలాయిట్ లాంటి సంస్థలను కన్సల్టెంట్లుగా నియమించుకొని సేవలు తీసుకుంటున్న విషయాన్ని వారు గుర్తుచేశారు.

ఇదే తరహాలో కంపెనీలో కార్పోరేట్ తరహా వైద్యాన్ని అన్ని ఏరియాలకు విస్తరించాలన్న లక్ష్యాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి సీఎంఎస్ కృషి చేస్తారన్నారు. అధికారుల సంఘం తరపున సంస్థ ప్రయోజనాలతోపాటు అధికారులు హక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో సింగరేణి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత యాజమాన్యంపైన, ప్రభుత్వం పైనా ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర, దేశ ఇంధన అవసరాల కోసం రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేపట్టాలని నిర్ణయించిందని, కానీ మన రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనుల్లో నిక్షేపాలు త్వరితగతిన తగ్గుతున్న నేపథ్యంలో కొత్త బొగ్గు బ్లాక్ ల సాధన కోసం యాజమాన్యం వేలంలో పాల్గొనాలని తమ సంఘం తరఫున కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రం సమర్పించామన్నారు. అలాగే కోల్ ఇండియా లోని అధికారులకు చెల్లించిన విధంగానే 2022-23 సంవత్సరపు పీఆర్పీని సింగరేణి అధికారులకు కూడా వెంటనే చెల్లించేలా యాజమాన్యాన్ని ఆదేశించవలసినదిగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారని దానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సీఎండీ కూడా పూర్తిస్థాయిలో పీఆర్పీ చెల్లింపు విషయంలో సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు



**ఎర్రుపాలెం ,నవభూమి,మార్చి 18:** ఎర్రుపాలెం వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డును మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సోమవారం పరిశీలించారు.మార్కెట్ కమిటీ సెక్రెటరీ చంద్రశేఖర్ ను యార్డులో నిల్వలు,గోడౌన్ సామర్థ్యం వివరాలు అడిగి తెలుసు కొన్నారు.అనంతరం అక్కడ ఉన్నరైతులు యార్డ్ లో సరైన ప్లాట్ ఫామ్స్ లేవని వేమెంట్ కాటా పనిచేయడం లేదని పలు సమస్యలు తెలిపారు.వీటన్నింటినీ పరిష్కరించడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సమస్య లను పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవులూరి సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,గూడేటి బాబు రావు,అనుమోలు వెంకట కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు,షేక్ జానీ బాషా, షేక్ ఇస్మాయిల్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య,మల్లెల లక్ష్మణరావు,దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు,బుర్రా నారా యణ,రేఖ నాగరాజు,వేములపల్లి వాసు,తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం..!

## ముగ్గురుపై కేసు నమోదు

## వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 18:** రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ ప్రజల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/ఈ,42/ఈఈ లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట), తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్), సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్, ఖమ్మం), ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ జరిపినట్లు తెలిపారు. ప్రధానంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూమి యాజమానులు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి జిపిఏ చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.

# బాధ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి మార్చి 18 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ రవి సోదరుడు బాధ వెంకన్న ఇటీవల మరణించగా, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన, రాష్ట్ర మాజీమంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్







**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, మార్చి 18:** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**కొత్తగూడెం మార్చి 18 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ ) రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మంగళవారం డిపిఓ కార్యాలయంలో అధికారికి పంచాయతీ కార్మికుల సమస్యలపై మెమొరాండం ఇచ్చారు. రెండు నుంచి అయిదు నెలల వరకు పెండింగ్లో వున్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతీ నెలా రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని, పిఆర్సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ను వేతనంగా చెల్లించాలని, ఆలోపు జీవో నెం. 60 ప్రకారం నైపుణ్యంలేని కార్మికులకు రూ.15600, అర్థ నైపుణ్యం గల కార్మికులకు రూ.19500, నైపుణ్యం గల కార్మికులకు రూ.22,750 వేతనంగా నిర్ణయించాలని, గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయించాలని, ఈ గ్రాంటు నుండే వేతనాలు చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలని, కార్మికులకు నష్టదాయకంగా ఉన్న జీవో నెం.51ను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలని, వివిధ కేటగిరీలన్నింటిని కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, వారికి పంచాయితీ అసిస్టెంట్గా నామకరణం చేయాలని, ప్రతీ వర్కర్కు ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు అమలు చేయాలని,ప్రమాద బీమాగా రూ.10 లక్షలుఇవ్వాలని, దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మారిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్గా రూ.5 లక్షలు ఇవ్వాలని, ఏడాదికి 3 జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని వాటికి నగదు రూపంలో అలవెన్సులు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ చట్టాలను అమలుచేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 8 గంటల పనిదినాన్ని అమలుచేయాలని. ఆదివారం, పండుగ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను అమలుచేయాలని, కార్మికుల అక్రమ తొలగింపులు, అక్కడక్కడ జరిగే అధికారుల వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లు పరిష్కారరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి ధనవంతరావు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్‌లలో నూతన బ్రేకర్లు ఏర్పాటు

**రామగిరి మార్చి 18 నవభూమి:** రామగిరి మండలం లోని బేగంపేట, రత్నాపూర్ 33/11 సబ్ స్టేషన్ లలో ఒక బ్రేకర్ పై రెండు ఫీడర్లు ఉండడం వలన ఎజిఎల్ ఫీడర్స్ ట్రిప్ అయినపుడు విలేజ్ లలో కరెంటు పోవడం జరుగుతుందన్నారు. దీనివలన ప్రజలకు వేసవి కాలంలో కరెంటు పోయి, ప్రజలకు ఇబ్బంది కలగావద్దనె అనే ఉద్దేశంతో, ఒక్కొక్క సబ్ స్టేషన్ లో రూ. 9,00,000 వ్యయంతో రెండు కొత్త బ్రేకర్లు ను పెట్టి పంపడం, ఫీడర్లు ను ఒక్కో బ్రేకర్ పై ఒక ఫీడర్ ఛార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు, మంథని డివిజన్ డీఈ వి.ప్రభాకర్, మరియు మంథని ఏడీఈ ఐ.కనుకయ్య, బేగంపేట్ ఏఈ. కె.మహేందర్ రెడ్డి, సబ్-ఇంజనీర్ కె.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, లైనుమాన్లు రమేష్, శివకుమార్, శ్రీనివాస్, ఎఎల్ఎంఎస్ రాకేష్, రమేష్, అంజి, శ్రీనివాస్, చారి, ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌కు వినతి





**టేకులపల్లి మార్చి 18 నవభూమి ప్రతినిధి:** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను బుధవారం అశ్వరావుపేటలోని పామాయిల్ గెస్ట్ హౌస్ లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్ళినట్టు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆంగోత్ భాస్కర రావు, జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు తెలిపారు. సింగరేణిలో గిరిజన ఉద్యోగుల పెండింగ్లో ఉన్న సమస్యలపై గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని, సింగరేణి హెడ్ ఆఫీస్ ఎంట్రన్స్ గేటు ముఖ ద్వారం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని, అంబేద్కర్ జయంతికి ప్రతి ఏరియాకి రూ.1,50,000 ఇవ్వాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య వెంకట్ రామ్, ఎస్సీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆంథోని నాగేశ్వరరావు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుంది

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు సీఎండీ ఎన్ బలరామ్ సింగరేణి శుభాకాంక్షలు



**కొత్తగూడెం మార్చి 18 నవభూమి ప్రతినిధి:** ఎస్ఎస్సి పరీక్షలు మార్చి21 ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. దీనికి సంబంధించి, సింగరేణి చైర్మన్, ఎం డి ఎన్.బలరామ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు పరీక్షలు విజయానికి ఒక సోపానం, దానికి మీ శాయశక్తులా కృషి చేయాలని, మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుందని, దృష్టి కేంద్రీకరించండి,సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ కలిసిన సందర్భంగా బలరామ్ హితబోధ చేశారు. సానుకూలంగా ఉండండి, మిమ్మల్ని మీరు నమ్ముకోండి మరియు ప్రకాశవంతంగా, పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి మనస్సు యొక్క స్పష్టత ఆత్మవిశ్వాసం ఉండాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. మీరు కష్టపడి చదివారు, విజయం పట్టుదలతో ఉండే వారికే అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రశాంతంగా ఉండండి, నమ్మకంగా ఉండండి మరియు మీ జ్ఞానాన్ని పని చేయనివ్వండి అన్నారు. మీ ప్రయత్నాలు మీరు పొందవలసిన విజయంగా మారాలి. బోర్డు పరీక్షలు మరో సవాలు మాత్రమే, దానిని ఆత్మవిశ్వాసంతో జయించండి, ఒత్తిడి లేదు, భయం లేదు, మీ ఉత్తమ ప్రయత్నం చాలని చెప్పారు.

## మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**అశ్వాపురం మార్చి 18 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మన ముఖ్యమంత్రి దేశంలో మొట్టమొదటిగా బీసీ రిజర్వేషన్ ని అమలు చేసి 29 రిజర్వేషన్ ని 42 కు పెంచి బీసీల అభ్యున్నత కోసం తీర్మానం ప్రవేశపెట్టినందుకు మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసి స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని తమ కాళ్లపై తాము నిలబడి తమ ఆర్థికస్థితిగతులను మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ముఖ్య మంత్రి మరియు రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మాజీ వైస్



ఎంపిపి బేతం రామకృష్ణ, మండల కార్యదర్శి తూము పెద్ద రాఘవులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ నరసింహారావు, నాయకులు ఆవుల రవి, మానాది సైదులు, సామకూరి వెంకన్న, సింగం శ్రీధర్, బొరాజు సంపత్, కుంట రాంబాబు, గోకినపల్లి సత్యనారాయణ, ఎస్కే మోషన్, చేంచల రాము, ఆటో నరసింహారావు, చంద్రారెడ్డి, మట్ట వీరభద్రారెడ్డి, చింతా రవి, కలేటి వీరయ్య, నూకల వేణు, శశికాంత్, పి రామకృష్ణ, గుడ్ల వెంకన్న, దొడ్ల రాంబాబు, శ్రీను, బెల్లి శ్రీను, చాప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఏఎంసీ చైర్మన్ బండారు

**ఎర్రుపాలెం, నవభూమి,మార్చ్ 18 :** పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు . మంగళవారం మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతివిద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావుతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 21వ తారీకున 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే పాఠశాలకు మంచి పేరు వస్తుందని అన్నారు.భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని అన్నారు.ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థిని అయినందున ఈ పాఠశాల అభివృద్ధి కొరకు,ప్రభుత్వం ద్వారా నిధులు రాబడతామని అన్నారు.అలానే వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు.



ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తున్న సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహక బహుమతులు అందించటం అభినందనీయమని అన్నారు.కార్య క్రమంలో ఎంఈఓ మురళీమోహన్రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు,మధుర మార్కెట్ కమిటీ సభ్యులు గులేటి బాబురావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీను, ఉపాధ్యాయులు వెంక మ్మ,పుల్లయ్య , వ్యాయామ ఉపాధ్యాయులు మారా బత్తుల జమలయ్య,కోట బాబి,శంకర్, లక్ష్మీ ,రామ కృష్ణంరాజు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

- నూతన కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ బృందం వినతి
- ఖమ్మం జిల్లాలోనే ఏదులాపురం మున్సిపాలిటీ నెంబర్ వన్ స్థానంలో ఉంచాలి
- దండి సురేష్

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 18:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ల శ్రీనివాస్ రెడ్డిని పెద్ద తండాలోని కార్యాలయంలో సిపిఐ బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలను అందజేసి.. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కమిషనర్ కు ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటైన నాటి నుంచి స్తంభించిపోయిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు పాలనా వ్యవహారాలు ప్రారంభం కాలేదన్నారు. దీనివల్ల మున్సిపల్ పరిధిలోని ప్రజలు జనన, మరణ, ధ్రువీకరణ, పత్రాలు, నూతన ఇండ్ల నిర్మాణ అనుమతులు, విద్యుత్ కనెక్షన్లు, ఎన్ఓసీలు జారీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అలాగే వేసవికాలం ప్రారంభమైనందున మంచినీటి సరఫరా, పైపులైన్ల రిపేర్లతోపాటు సంక్షేమ పథకాలైన పెన్షనర్ల దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఏదులాపురం చెరువు వరదనీరు నాళాలు పూడికతో నిండిపోయి వర్షాకాలంలో నీరు పొంగి వరంగల్ క్రాస్ రోడ్, శ్రీరామ్ నగర్, ఆర్ఎస్ నగర్ల లోని ఇళ్లల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ఇలా ఏదులాపురం మున్సిపాలిటీలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విన్నవించారు. ఖమ్మం జిల్లాలోనే ఏదులాపురం మున్సిపాలిటీని మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని, తమ పార్టీ నుంచి సహాయ సహకారం అందిస్తామని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, బానోతు రాంకోటి, మాజీ ఎంపీపీ మేళ్లచెరువు లలిత, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, గణపరపు వీరన్న , వెంపటి రాము, కోట శ్రీనివాస్ రెడ్డి, షేక్ జానీ, కొనకటి రామకృష్ణారెడ్డి, గూడ బాబు రెడ్డి, చిదుముల బాబు రెడ్డి, పెండ్లి నర్సిరెడ్డి, ధరావత్ కృష్ణ, బోడాబద్రు, బానోతు గడ్డ, దేవా, బట్ట బాబు, మల్లికార్జున్, మహేష్, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, రెబగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి


# అంతర్రాష్ట్ర దొంగ తిరువీధుల సురేందర్ అరెస్టు

- ఉభయ రాష్ట్రాల్లో 43 కేసుల్లో నిందితుడు
- 461 గ్రాముల బంగారం
- 424 గ్రాముల వెండి
- 3,33,000 నగదు
- 45 లక్షల విలువైన ఆస్తి రికవరీ
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 18 :** మార్చి 10వ తేదీ రాత్రి 9 గంటలకు సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నరేష్ కుమార్ కు అనుమానాస్పద వ్యక్తి తారసపడటంతో పట్టుకునే ప్రయత్నం చేయగా హత్య చేయాలనే ఉద్దేశంతోనే కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పారిపోయిన నిందితుడు అంతర్ రాష్ట్ర దొంగగా గుర్తించారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పట్టణ సీఐ కార్యాలయంలో విలేకరులకు తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మధ్యాహ్నం కొత్తూరు వైకుంఠధామం దగ్గర గుర్తు తెలియని వ్యక్తిని గమనించిన కొందరు పట్టణ సీఐ తెల్లబోయిన కిరణ్ కు సమాచారం అందించారు. ఎస్సై కవిత, కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, నరేష్ కుమార్ వెళ్లి చూడగా అంతర్రాష్ట్ర గజదొంగ పేరుగాంచిన తిరవీధుల సురేంద్ర గా గుర్తించడం జరిగిందన్నారు. పోలీసులు అతన్ని విచారించారన్నారు. కానిస్టేబుల్ నరేష్ కుమార్ పై దాడికి సంబంధించి సత్తుపల్లి పిఎస్ లో క్రైమ్ నెంబర్ 126/2025 గా నమోదు చేయడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ నరేంద్ర పై దాడి చేస్తున్న సమయంలో దగ్గర్లో ఉన్న ప్రసాద్, రాజు అనే వ్యక్తులు నిందుతున్ని తిరువేదుల సురేందర్‌గా గుర్తించారన్నారు. గాయపడిన కానిస్టేబుల్ ను వారిద్దరు రక్షించి ఆసుపత్రికి తరలించారన్నారు.తిరువీధుల సురేంద్ర తాపీ మేస్త్రీ గా పని చేస్తూ ఆస్తి దొంగతనాలకు అలవాటు పడ్డాడన్నారు . ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామమన్నారు.

తల్లికి 300 విలువ చేసే చీర కొనడానికి సురేందర్ మొదట దొంగతనం చేశాడన్నారు. ఆ తర్వాత నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో 90కి పైగా నేరాలు చేశాడన్నారు . చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓ కేసులో నేరస్థుడిగా శిక్ష అనుభవిస్తు 25.11.2024 బెయిల్‌పై విడుదలయ్యాడన్నారు. అప్పటి నుంచి మూడు నెలల వ్యవధిలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏడు జిల్లాల్లో 43 దొంగతనాలు చేశాడన్నారు. వాటిలో ఖమ్మం కమిషనరేట్ లో 15 దొంగతనాలు చేసాడన్నారు . కొత్తగూడెంలో 4 దొంగతనాలు,



మహబూబాబాద్‌లో 3 దొంగతనాలు, వరంగల్ కమిషనరేట్‌లో 3 దొంగతనాలు సూర్యాపేటలో 7, నల్గొండలో 5, ఏలూరులో 5, పశ్చిమ గోదావరిలో 1 దొంగతనం చేయడం ద్వారా మొత్తం 43 దొంగతనాలు చేశారన్నారు. నిందితుడు నేరం చేయడానికి ఆఫ్‌లైన్ గూగుల్ మ్యాప్‌లను ఉపయోగిస్తాడ న్నారు. సాధారణంగా దొంగతనం చేయడానికి ఎంచుకున్న ఇళ్లను ఫ్లాగ్ చేస్తాడన్నారు.

అతను ఎక్కువగా శ్మశాన వాటికలో ఆశ్రయం పొందుతాడన్నారు. దొంగిలించబడిన సొత్తును అదే స్థలంలో దాచేవాడన్నారు. సత్తుపల్లి కానిస్టేబుల్ నరేష్ కుమార్ పై హత్యాయత్నం కేసులో నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితుడు త్రివిధుల సురేంద్ర ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 90 ఆస్తి నేరాలకు పాల్పడ్డాడన్నారు. రెండు కేసుల్లో అతని నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు 1.33.7 గ్రాముల బంగారు హారం,

2. 58.5 గ్రాముల 2 గోల్డ్ నెక్‌లెస్ లు 3. 39.0 గ్రాముల5 బంగారు గొలుసులు

4. 24.8 గ్రాముల గోల్డ్ బ్లాక్ స్టోన్స్ థ్రెడ్,

5. 107.3 గ్రాముల 33 జతల బంగారు చెవి రింగులు,6.99.7 గ్రాముల 26 బంగారు ఉంగరాలు 7.20.6 గ్రాముల1, ఒక బంగారు ముక్క, 8.23.9 గ్రాముల బంగారు పుస్తెలతాడు, 9. 18.1 గ్రాముల బంగారు దిద్దులు, మట్టీలు 2 జతలు, 10. 18.1 గ్రాముల బంగారు చైల్డ్ బ్యాంగిల్స్, 10.1 గ్రాముల 11 బంగారు పిల్లల ఉంగరాలు,

మొత్తం 461.18 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయన్నారు.

12, వెండి ఆభరణాలు 424 గ్రాములు

13.మొబైల్ ఫోన్లు 01,14. చక్రవాహనాలు -2 ఉండగా వాటిలో ఒకటి యునికార్న్, రెండవది గ్లామర్ అన్నారు. నగదు రూ 3,33,000 రికవరీ చేయడం జరిగిందన్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 43 కేసుల్లో మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ. 45,00,000 ఉంటుందన్నారు.









# కార్మికుల సంక్షేమమే 1535 యూనియన్ ధ్యేయం

### యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్





**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** సంస్థ అభివృద్ధి, ఆ సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమమే 1535 యూనియన్ ధ్యేయమని యూనియన్ సెంటర్ కమిటీ అధ్యక్షులు ఎంఏ వజీర్ అన్నారు. సోమవారం రాత్రి కెటిపిఎస్ ప్రాంగణం లోని యూనియన్ కార్యాలయంలో 27 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కు ముఖ్య అతిధిగా వజీర్ పాల్గొని, భారీ సంఖ్య లో పాల్గొన్న కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా తమ యూనియన్ కార్మికుల సమస్యలపై రాజి లేని పోరాటాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఏ పోరాటం చేసిన అందులో తమ యూనియన్ విజయం సాధించటం తథ్యమన్నారు. ఈ 27 సంవత్సరాల కాలంలో కార్మికుల న్యాయ పరమైన సమస్యల పై జెన్కో యాజమాన్యం తో అనేక చర్చలు జరిపి చర్చలు విఫలమైతే ప్రత్యేక్ష, పరోక్ష పోరాటల ద్వారా ఆయా సమస్యలను పరిష్కారించు కోవటం ఒక 1535 యూనియన్ కె సాధ్యమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సంస్థల లో డైరెక్టర్ పదవులను భర్తీ చేయక పోవటం దురదృష్ట కరమన్నారు. డైరెక్టర్ పదవులు భర్తీ చేయక పోవటం కారణంగా పాలన కుంటూ పడటమే కాకుండా, కార్మికుల, ఉద్యోగుల సమస్యలు అపరిశ్రతంగా మిగిలిపోతాయని పేర్కొంటూ, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంస్థలో డైరెక్టర్ పదవులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ యూనియన్ కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. వారికీ ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుండి వాటిని పరిష్కరించటం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన కార్మికులకు శుభాకాంక్షలు అందచేశారు. సెంట్రల్ కమిటీ కార్యదర్శి డి రాధాకృష్ణ అధ్యక్షతన ఈ సమావేశం లో 1535 నాయకులు పుట్టా నాగేశ్వరావు,పి రాము, శంకర్ మణి,గంజి సతీష్, ఏ ధనయ్య, వెంకటేశ్వర్లు, వెలదండీ ప్రసాద్, కేషులాల్, బాలాజీ నాయక్, పుల్లా రావు, రాంచందర్, డి నాగేశ్వరావులతో పాటు కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# బీసీ గురుకుల విద్యాలయాల్లో దరఖాస్తుల ఆహ్వానం

**అశ్వారావుపేట రూరల్ మార్చి 19 నవభూమి:** అశ్వారావుపేట బాలుర బీసీ గురుకుల విద్యాలయాల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి గానూ 6, 7, 8, 9వ తరగతి (ఇంగ్లిషు మీడియం)లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు అశ్వారావుపేట బీసీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ఏ రేణుక రాణి తెలిపారు. ఆసక్తిగల బాల, బాలికలు 150 రూపాయల రుసుముతో ఈనెల 31 లోగా %https://mjptbcadmissions.org%/వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# పాకాల ఏటిపై హైలెవల్ వంతెనకు నిధులు మంజూరు చేయాలి

**గార్ల, నవభూమి, మార్చి 18:** గార్ల మండలం రాంపురం సమీపంలోని పాకాల ఏటిపై హైలెవల్ వంతెన, ముల్కనూరు వద్ద మున్నేరు పై నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు నిర్మాణానికి ఈ బడ్జెట్ లో నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, సిపిఎం గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం వి.పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి బడ్జెట్ లో నిధుల మంజూరుకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళాలని కోరారు.చెక్ డ్యాం లో నీరు పూర్తిగా ఎండిపోయిందని,పశువుల కు,యాసంగి పంటలకు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని,చెక్ డ్యాంకు శ్రీరాం సాగర్ నీటిని విడుదల చేసి,పట్టణ ప్రజల



కు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్,మల్లెల నాగమణి, చింత మౌనిక,భాగం లోకేశ్వరావు,చింత ఎల్లయ్య,ధారావత్ కై బాబు,అలవాల రామకృష్ణ, ఇస్లావత్ రాము పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్

■ మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు సేవ చేసే అదృష్టం ఈ ప్రాంతాధికారులకు దక్కింది

**అశ్వారావుపేట టౌన్ మార్చి 19 నవభూమి:** మారుమూల ప్రాంతం కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు సేవ చేసుకునే అవకాశం అధికారులకు దక్కిందని అటువంటి అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే గిరిజనుల పట్ల మర్యాద పూర్వకముగా పలకరించి వారి సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తే జీవితాంతం గిరిజనులు మిమ్మల్ని దేవుళ్ళ భావిస్తారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. మంగళవారం నాడు కావడిగుండ్ల, గాండ్ల గూడెం కొండరెడ్ల గ్రామంలలో ఏర్పాటుచేసిన గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే గిరిజనులకు అడవులపై పూర్తి ఆధిపత్యం ఉందని అందుకు ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్పరాదని, అడవులలో దొరికే అటవీ ఫలాలతో మొదలుకొని ప్రతి అంశంలో వారికి హక్కు ఉంటుందని అన్నారు. కొండరెడ్ల గిరిజనులు నివసించే ఆవాసాలలో తప్పనిసరిగా రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఫారెస్ట్ అధికారులు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, ఫారెస్ట్ చట్టంలో ఏమైనా లోసుగులు ఉంటే గిరిజనుల సౌకర్యార్థం సవరించాలని, 9 కొండ రెడ్ల గ్రామాలలో ఉన్న గిరిజనులకు రోడ్డు, కరెంటు సౌకర్యం ఒక నెలలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అలాగే 152 సర్వే నంబర్ కింద 3372 ఎకరాల పొలం గిరిజనులకు సాగు చేసుకోవడానికి సమస్యగా ఉన్నందున దానికి సంబంధించిన సమస్యను కూడా 15 రోజుల్లో పరిష్కరించాలని, అలాగే కొత్తగా చెక్ డ్యాములు నిర్మాణానికి మూడు నెలల్లో ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గిరిజనులు కోరిన ప్రకారము మినీ ఐటీడీఏ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని, తండాలో గూడాలలో గిరిజనులకు విద్యుత్ కనెక్షన్ కొత్త కరెంట్ పోల్స్ నిర్మాణం, పోడు పట్టాలు ఉన్నవారికి పోడు పట్టాలు ఉన్నవారికి గిరివికాసం ద్వారా కరెంటు బోర్లు మోటార్లు ఇప్పించాలని, అలాగే ఇక్కడి పాఠశాలలో పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొరకు కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు విద్యాశాఖ వారికి పంపించాలని, ఈఎంఆర్ఎఫ్ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు సమకూరుస్తున్నందున విద్యార్థులను చేర్పించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టిసి ఎండి సజనర్ తో మాట్లాడి వారం రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో 12 కోట్ల గిరిజనులు నివసిస్తున్న తండాలను అభివృద్ధి దిశలో తీసుకు వెళ్ళడానికి ఎస్టి కమిషన్ కేంద్ర ప్రభుత్వం నియమించిందని అందుకు గిరిజనులు ఏ సమస్య ఉన్న వెంటనే ప్రత్యేక వెబ్సైట్ %షుషు.అవెర్.అఱవె.ఱఅ% లేదా %యఖేశ్ట్రబ ఫ్ట్రబంయిఖఱఅ ఏఅవెర్.అఱవె.ఱఅ% ద్వారా దరఖాస్తు తో పాటు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి తనకు తెలియజేయాలని మీ యొక్క సమస్యను తప్పనిసరిగా పరిష్కరిస్తానని అన్నారు. అంతకుముందు కావడి గుండ్లలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలను సందర్శించి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని, ప్రస్తుతం ఈ పాఠశాలలో డైనింగ్ హాల్ కిచెన్ మరియు డార్మెటరీ విద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదులు సరిపడా లేవని తన దృష్టికి వచ్చినందున గ్రామస్తులు 5 ఎకరాల స్థలం ఇస్తున్నందున వెంటనే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి పాఠశాల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ కావడి గుండ్ల, గాండ్ల గూడెం గ్రామాలలోని గిరిజన రైతులకు సంబంధించిన పోడు పట్టాలు దాదాపు 60 మంది గిరిజనులకు అందించడం జరిగిందని ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి తప్పనిసరిగా సర్వే చేయించి













అందిస్తామని, పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు బోరు మోటారు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అందరికీ అందేలా చూస్తామని, చదువుకున్న గిరిజనని నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఐటిడిఎ ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని కానీ ఎవరు సరిగా వినియోగించుకోవడంలేదని, జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారు తప్పనిసరిగా ఖమ్మం కొత్తగూడెం హైదరాబాదులలో నెలకు 18 వేల నుండి 20 వేల వరకు వేతనముతో విధులు నిర్వహించి జీవనోపాధి పెంపొందించుకోవచ్చు అని, త్వరలో గిరిజన యువతి యువకుల సౌకర్యార్థం దమ్మపేట, అశ్వరావుపేటలలో జాబ్ మేళా నిర్వహిస్తామని, గాండ్ల గూడెం నుండి చెన్నాపురం వెళ్లడానికి 5 కిలోమీటర్ల మీద రోడ్డు వేయడానికి డిసెంబర్ మాసంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, ప్రతిపాదనలో రాగానే ఫారెస్ట్ వారి క్లియరెన్స్ తీసుకొని రోడ్డు నిర్మాణం పూర్తిచేసి తొందర్లోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని, పోడు పట్టాలు తీసుకున్న రైతులు తక్కువ దిగుబడితో అధిక లాభాలు వచ్చే పంటలు వేసుకోవాలని, అలాగే బోర్లు మోటార్లు వేయని పొలాలలో చెక్ డ్యాములు తప్పనిసరిగా వేసవిలో కట్టిస్తామని, ఐటీడీఏ భద్రాచలానికి రావడానికి ఇబ్బందులు పడుతున్న గిరిజనుల సౌకర్యార్థం ప్రతి నెలకు ఒకసారి దమ్మపేటలో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని, అలాగే ఐటీడీఏ కార్యాలయంకు వచ్చే గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తప్పనిసరిగా గిరిజనులు ఆ కంప్లైంట్ బాక్స్ లో వేయాలని అన్నారు. తనను సంప్రదించడానికి గిరిజనులు సోమా, గురువారాలలో రావచ్చని, మిగతా రోజులలో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఐటీడీఏకు రావాలని అన్నారు. అనంతరం వివిధ సమస్యల గురించి గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం దారా ప్రసాద్ చైర్మన్ ఆధ్వర్యంలో మళ్ళాయిగూడెం, రామన్నగూడెం గ్రామంలోని 12 మంది సభ్యులు, 180 మంది రైతులు కలిసి నడుపుతున్న జీవా ప్రాజెక్ట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి, వాటితో తయారుచేసిన వంటకాలను చవిచూశారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎస్పీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఏ టి డి ఓ చంద్రమోహన్, మాజీ సర్పంచులు భూలక్ష్మి, చిలకమ్మా, డి ఈ బాపనయ్య, ఏఈ ప్రసాద్ మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలోని పలు గ్రామాల బాధితులను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి మార్చి 18(నవభూమి):** రాయపర్తి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలో పలు గ్రామాలను సందర్శించి, అనారోగ్యం, మరణాలు మరియు కుటుంబ కలహాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.. బాలునాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్ గారి సతీమణి ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మైలారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గాడిపెల్లి సారయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల వెంకన్న గారు ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెరికెడు గ్రామంలో రాజ్ మహ్మద్ గారి తల్లి మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, మద్దతుగా నిలిచారు. రాయపర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో బొమ్మల సతీష్ మరణించగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పత్రికా మిత్రుడు లక్ష్మణ్, మల్లేష్ అన్న గారు ఐత వెంకన్న గారు మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఎలాంటి సహాయం అవసరమైనా అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మన నారాయణ గారి సతీమణి మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కొలనపల్లి గ్రామంలో సీనియర్ మహిళా కార్యకర్త వంగాల మారమ్మ గారు అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు..

ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, స్థానిక ప్రజలు బీతదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలి సేవలను ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యువజన సంఘ నాయకులు గ్రామ పెద్దల బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

